# నీటి మాటలు

## కె.కె. రఘునందన

వీలైనంతలో ప్రపంచాన్ని తరచి చూడాలి. అది అందరికీ సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే అందరూ వ్యాపకాల ఊబిలో కూరుకుపోయి ఉన్నారు. ఒకవేళ సాధ్యమైనప్పుడు తరచి చూస్తే మాత్రం లోకమంతా చిత్రాతి చిత్రం.

ప్రపంచంలో అధిక స్థానం ఆక్రమించిన సముద్ర జలాలన్నీ ఉప్పుమయం. ఇంక నదుల మాటకొస్తే వరదల కోసమే తాము పుట్టినట్లుగా ఆకస్మికంగా ఊరువాడలు ముంచెత్తిపోవడంతో అధిక ప్రయోజనాలకి మచ్చ తెస్తున్నాయి.

మరి! ఓవైపు చూస్తే భూగర్భ జలాలు హరించుకుపోతున్నాయని, వాటిని ఈ క్షణం నుండీ పదిలపరచుకోకపోతే రానున్న తరాలకు పెద్ద ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి వుందని చెవినిల్లు కట్టుకుని ఘోషిస్తున్నాయి ప్రభుత్వాలు, పత్రికలు.

అయినాకానీ నీటి ఎద్దడి విలయతాండవం చేస్తూనే వున్నది. ఇక మా మాటకొస్తే నేనా మధ్య తరగతి మానవుడిని. మాకో తాతలనాటి పెంకుటిల్లు. ఈ తరంవాళ్ళు చాకిరీ చేసే ఓపికలేనన్ని గదులు, పుట్టబలిసినట్లుగా పెరడు, అరవై అడుగుల లోతున్న నుయ్యి, కానీ ఆ నూతిలో నీరే లేదు. దానిలో ఊటలు ఊడ్చుకుపోయినాయి. తమని పైకి తెచ్చి శిల్పాలుగా మలచుకోమని సూచిస్తున్నట్లుగా బండ రాళ్ళు.

నిజానికి ఆ రోజులు ఉమ్మడి కుటుంబాలకు నిలయాలు. గంపెడుమంది సంతానాలు, చీటికీమాటికీ స్నానపానాదులుగావించే చాదస్తాలుండేవి. వీటన్నింటికీ ఓ ఒడ్డు కాస్తున్నట్లుగా బావులన్నీ సుజలాం...సుఫలాం అన్నట్లుగా జల దేవతలను నిక్షిప్తం చేసుకున్న చందంగా విలసిల్లేవి. ఆ నాటికి ఓ బోర్ ఉందా? రక్షిత మంచినీటి పథకాలున్నాయా?

అదీగాక మా ఊర్లో పెద్ద రాతికొండ. పది పదిహేను అడుగులు తవ్విన దగ్గర్నుంచి నున్నగా పెద్ద పెద్ద పణుకులు... వున్న ఒక్క చెరువు ఎండకట్టుకుపోయింది.

మరి మాకేమో ఉన్న ఒక్క ఆధారం కొండవార పాత నుయ్యి. అక్కడినుంచి మూడు బిందెలు తేవాలంటే ముచ్చెమటలు పోస్తాయి శ్రీమతి సువ్రతకు. ఎంతోకాలమై మేం ఆ నుయ్యి నుండే నీళ్ళు మోసుకుంటున్నాం. ఆ నుయ్యికి యజమాని మంకుడు. తాగుముచ్చు వెధవ. నూతికి వెళ్లిన ప్రతిసారి కల్లు తాగి అల్లరి చేయడం వాడి పని. ఏమీ ఇవ్వని వారిని ఏమీ అనడు. వాడి పెత్తనమంతా పైసలు రాల్చే మా మీదనే.

ఒక్కోసారి సువ్రత కనుల్లోంచి రక్తం చుక్కలు కారేవి. ఓ నలభై సంవత్సరాలపాటు అమ్మ కూడా ఇదే నరకం అనుభవించింది.

పోనీ మనిషిని పెట్టి పొరుగు గ్రామం నుండి మోయించుకుందామన్నా పలికే మనుషులు సున్నా.

ఈ నీటి కటకటకి జడిసి పట్నానికి మకాం మారుద్దామన్నా విశాలమైన లోగిళ్ళలో స్వతంత్రంగా మసలిన మాకు ఆ ఇరుకిళ్ళు ఏమాత్రం సరిపడవు. దీనికి ససేమిరా అంగీకరించలేదు ఎవరూ.

''ఏవండీ! నాదో మనవి. సాహసించి మనమో బోర్ వేయించుకుంటే...'' బెరుగ్గానే అడిగింది సువ్రత.

''ఔనురా. మీ నాన్నగారంటూండేవారు జలం కూడా ఏ మూలనో నక్కి వుంటుందని. అప్పుడు బోరింగ్‌లు లేకనే భారీగా బావి త్రవ్వించారు. అయినాసరే అప్పట్లో ఇంత నీటి ఎద్దడి మేం ఎరగం. కొద్ది నెలలు మాత్రం కొండవార నూతి నుండి మోసి తెచ్చే దాన్ని'' అమ్మ సైతం సమర్థించింది.

ఎవరెలాగన్నా నాలో ఆశ మాత్రం కలగలేదు. ఈ పణుకుల నేలలో జలదేవత సాక్షాత్కారం గగన కుసుమమే. ఎందుకంటే ఇదివరలో రెండుమూడుచోట్ల బోర్లువేసి ఫెయిలైనారు. ఇది చూసిన జనం జలాన్వేషణకై సాహసించడం విరమించుకున్నారు.

''కనీసం మన ఊరిలో ఎక్కడో ఒక చోటయినా బోరింగ్ పడితే నేనూ మదుపుపెట్టి వేయించుకునేవాడిని'' నిట్టూరుస్తూ జవాబిచ్చాను.

అమ్మ, సువ్రతల మనోవిహాయాసం మీద మసి పూసానేమోననిపించింది.

ఈ సంవత్సరం ఎండలు మహా ఉధృతంగా ఉన్నాయి. మా రాతికొండ పుణ్యమాని వేసవి తాపానికి అగ్రగామిగా నిలిచింది మా ఊరు.

నిద్రలేని రాత్రులు వేడిమి మూలంగా కానేకాదు. తెల్లారితే నీళ్లెలా, ఎక్కడ దొరకుతాయనే బితుకుబితుకుగానే గడుస్తున్నది బ్రతుకు.

అందులో చల్లని వార్తలా...

'మనింటి వెనుకనున్న పిల్లల బడికి బోర్ శాంక్షన్ అయింది. రేపో మాపో వచ్చి వేస్తారుట'' సువ్రత కొద్ది వివరాలందించింది.

మా ఊరి బడికి డిపిఇపి ఫండ్స్‌లో బోరింగ్ శాంక్షన్ అయింది. చెక్ కూడా హెడ్మాస్టర్‌గారికి అందించారని తెలిసింది.

మా బడికి హెడ్మాస్టర్ ఎవరో కాదు గణపతి. మా ఊరి సర్పంచ్ ఏకైక తనయుడు. ఉన్న ఊర్లో ఉద్యోగం చేసుకుంటూ పొలాలు పుట్రలు చూసుకుంటూ జీవిస్తున్న కులాసా జీవి.

మిగతా వివరాలన్నీ మిత్రుడైన గణపతి ద్వారా సేకరించవచ్చని కలిసాను.

''గవర్నమెంటుకి ఖర్చెలా అవాలని క్షణానికో పథకం పెట్టి శాంక్షన్ చేస్తుంది సరే. అయినాకానీ ఈ ఊర్లో మచ్చుకి ఒక్కటంటే ఒక్క బోరింగ్ సక్సెస్ అయిన దాఖలా ఉందా? పోనీ ఈ స్కూల్‌కే వేయించ ప్రయత్నించామనుకో. ఉత్తి దండగయిపోదూ. గవర్నమెంట్‌కి నేను మాత్రం చెక్ రిటర్న్ చేసేస్తాను'' తెగేసి చెప్పాడు గణపతి.

అయితే వాడన్నదాంట్లో తప్పేమీలేదు. పాఠశాల ఎదురుగ్గానే పెద్ద రాతి కొండ. పైగా అక్కడికి అతి చేరువగా విఫలమైన బోర్‌కి సాక్ష్యంగా పింపిరిపట్టిన ఇనుప గొట్టం.

''గణపతీ! మనకొచ్చింది మన చేతి సొమ్ము కాదు. ప్రభుత్వం డబ్బేకదా. ఓసారి ప్రయత్నించకూడదూ?''

నేనా చిన్న సలహా ఇచ్చేసరికి వాడికి అంతా ఇంతా కోపం రాలేదు.

''ప్రభుత్వం సొమ్మయితే ఒకటీనూ మనదైతే ఒకటీనా? ఏం నువ్వెందుకు సొంత సొమ్ము పెట్టి బోర్ వేయించటానికి ముందుకు రావడంలేదు. అంటే నీ సొమ్ము నష్టమైపోకూడదు. అంతేకదా!''

వాడి వాదనను ఎదుర్కోలేకపోయాను.


అయితే ఈ సందర్భంగానైనా ఈ బడిలోగాని బోరింగ్ పడితే మాలాంటివారు మరెందరో సాహసించేవారు.

కానీ గణపతి వ్యతిరేక ధోరణి తెలిసి వెర్రెత్తిపోయాడు నోడల్ ఆఫీసర్.

''రేపు వారంరోజుల్లో జరగబోయే జన్మభూమి కార్యక్రమంలోగా పని పూర్తి కాకపోతే మా దుంపలు తెగేస్తారు'' అని గణపతిని చీవాట్లు పెట్టి తను

స్వయంగా రంగంలోకి దిగి శరవేగంగా బోర్‌వెల్స్ వారిని విజయనగరం నుంచి రప్పించాడు నోడల్ ఆఫీసర్.

అడ్డుగా వున్న ప్రహరీగోడ పడగొట్టించి మరీ బోర్ లారీ బడిలోకి రప్పించారు. చాలాకాలం తరువాత బోర్ లారీ ఊర్లోకి రావడం జనా



నికి మహావింతగా అనిపించింది.

జనమంటే జనం కాదు.

ముప్పై అడుగులు దాటిందో లేదో పెద్ద చప్పుడుతో ఆగిపోయింది. రిగ్ విరిగిపోయింది. అదీ అడ్డంగా.

గణపతి మొహంలో విజేత లక్షణాలు.

''నేచెప్పలేదుటండీ ఈ చట్టుబండల మీద పడదని. గవర్నమెంటుకి బుద్ధి లేదు'' అని నోడల్ ఆఫీసర్ వినాలని వీరావేశంగా అన్నాడు.

అతనికి పొలిటికల్ గ్రిప్ ఎంతవుందో జనం ఊపిన బుర్రలెక్కపెడితే తెలుస్తుంది.

అయితేమాత్రం నోడల్ ఆఫీసర్ తక్కువవాడా? పట్టు వదలని విక్రమార్కుడు కాదూ?

ఈసారి జియోలజిస్టుని తీసుకువచ్చి మరీ స్పాట్ పెట్టించాడు. అప్పుడు కూడా గణపతి పుల్లవిరుపు మాటే అన్నాడు.

''చూడు! నిన్న ఫెయిలయిన స్పాట్‌కి, ఇప్పుడు ఐడెంటిఫై చేసిన స్పాట్‌కి ఏమిటి తేడా? పదడుగులు... అదేదో నిన్ననే జియోలజిస్ట్‌ని పిలిపిస్తే? అంటే ఎలా గవర్నమెంటు నష్టపో

వాలన్న ఆలోచనే...'' తన మనసులో వున్నది కక్కేసాడు గణపతి.

ఊరందరి దృష్టి స్కూల్ బోరింగ్ మీదనే. బోర్ వెల్స్ వారి ఈసారి ప్రయత్నం సఫలం ఔతుందో లేదోనన్న ఉత్సుకత.

ఇరవై అడుగులకు కంకర తగిలింది. మరో పదిహేను అడుగులకు తెల్లటి రాతిగుండ. కళ్ళు చిట్లించి చూస్తున్నారంతా. ఎనభై అడుగులక్కూడా అతీగతీలేదు.

అర్ధరాత్రి అయిపోయింది. ఒకరొకరే జారుకున్నారు. గణపతి ఉత్కంఠలో మునిగిపోయి ఉన్నాడు. నాకు రెప్పలు వాలిపోతున్నాయి.

''చూసావా! నేనంటే ఒక్కరు కూడా ఖాతరు చేయలేదు. ఎంతైనా వారు అధికారులు. మనం సబార్డినేట్లుమి. వారి మాటకు ఎదురుచెప్పకూడదు కదా! ఇంక పడ్తుందన్న ఆశ నాకయితే లేదు. నువ్వు కమ్మగా నిద్రపో. నాకెలాగూ తప్పదు.''

నిజానికి గణపతి గొణుగుడు భరించలేకనే ఇంటికెళ్ళడానికి లేచాను.

ఇంటికెళ్ళి తలుపు తట్టగానే సువ్రత తీసి ''బోరు పడిందా? నీళ్ళు పడ్డాయా?'' ఆత్రంగా కళ్ళు వెడల్పు చేస్తూ ప్రశ్నించింది.

అంటే ఈ క్షణంవరకూ సువ్రత కూడా రెప్పవాల్చలేదన్న మాట. నీటికై ఎంత తహతహ!

''ఇంకా పడలేదు. నువ్వేంటి పడుకోలేదు'' అడిగాను.

''బోర్ చప్పుళ్లకు నిద్ర రాలేదండీ.''

అది అబద్ధమని... ఆమె గుండె చప్పుళ్లు ఎరిగిన నేనెరుగుదును.

అమ్మకూడా వసారాలో మంచంపై పడుకుని అటూ ఇటూ దొర్లుతోంది.

నిజానికి అమ్మ కాలం చేయడానికి ఎంతో దూరంలేదు. అయినప్పటికీ గ్రామ సౌకర్యాలు మెరుగు పడాలని ఎంతగా కాంక్షిస్తోంది!

తెల్లవారురఝామున బాగా నిద్ర పట్టేసింది.

''ఒరేయ్ అబ్బాయ్.. అబ్బాయ్'' అని అమ్మ.

''ఏవండీ... ఏవండీ'' పరవశంతో సువ్రత పరవళ్ళు తొక్కుతూ పిలుపులు.

ఆ అలికిడికి గభాలున లేచాను.

''మరి... మన స్కూల్ దగ్గర బ్రహ్మాండమైన జల పడిందట.''


వార్త వినడంతోటే పళ్ళయినా తోముకోకుండా ఒకటే పరుగు.

స్కూల్ దగ్గర బోర్ వేసిన ప్రాంతంలో చుట్టూతా పడ్డ రాతి ముగ్గుని తట్టలకు, బుట్టలకు ఎత్తుకుంటున్నారు. ఎగజిమ్మిన నీరు నేలతల్లిని తడిపిన సాక్ష్యం బురద రూపంలో.

గణపతి మొహం తెల్లబోయినట్లుగా...

''ఇదిగో బడి దగ్గర బోర్ పడిందిగా. ఇది మీకు గ్రీన్‌సిగ్నలే. మీరూ మొదలెట్టండి త్రవ్వకాలు'' అతగాడెలాగన్నా అది నా మనసులో బలంగా నాటుకున్నాయి. నేననేకాదు చాలామందిలో సొంత బోర్ యోచన మెదిలింది.


రెండురోజులకు స్కూల్ బోర్ చుట్టూ పళ్లెం



## కొత్త ఆయుధాలు

జపాన్, కొరియా వారు సరికొత్త ఆయుధాలను తయారు చేయడంలో నైపుణ్యులు. ఇటీవల జపాన్‌వారు ఓ వలను తయారుచేసి రికార్డు సృష్టించారు. ఈ వల విశేషం ఏమిటంటే జూన్‌లో జరిగే ప్రపంచ కప్ ఫుట్‌బాల్ పోటీలలో ఈ వలను ప్రయోగాత్మకంగా ఉపయోగిస్తున్నారట. ఈ వలలో పడితే శత్రు సైన్యం తప్పించుకోలేదట. 150 డాలర్లు ఉంటుందట ఒక్కోదాని వెల. జపాను పోలీసులు నేరస్థుల్ని పట్టుకోవడంలో అప్రమత్తంగా ఉంటారట. చూద్దాం!

## మెర్‌లైన్ స్టాట్యూ



సింగపూర్‌లోని అత్యంత ఫ్యామస్ మెర్‌లైన్ స్టాట్యూ యిదే. ఇక్కడికి వచ్చిన సందర్శకులు ఈ స్టాట్యూని చూడకుండా వెళ్ళరు. సింగపూర్‌కి సింబల్ కూడా ఇది.

- ప్రియ

కట్టారు. పడగొట్టిన ప్రహరీ లేపారు. అది మొదలు ఒకటి అర జనం స్కూల్లోకొచ్చి నీళ్ళు నింపుకోవడం ప్రారంభించారు. మాకూ అదే గతయింది.

రానురానూ ఊర్లో అందరూ దానిమీదనే ఆధారపడ్డారు. పాఠశాల వేళల్లో రణగొణ ధ్వని అవుతుందన్న నెపంతో జనం రాకుండా కట్టుదిట్టం చేసాడు గణపతి.

ఈ విషయంలోనే స్కూలు కమిటీవారికీ, ఊర్లోవారికీ వాదప్రతివాదాలు జరిగాయి.

ఏదో నాలుగు నీటిబొట్లు తమ గొంతు తడుపుతాయనుకుంటే నాలుక పిడచగట్టుకుపోయేలా చేస్తారాని దెప్పి పొడిచారు జనం.

అదే సంగతి నేనూ గణపతితో అన్నాను.

''ఇది స్కూల్ బోర్ నాయనా! పిల్లల దాహాలకి, స్కూల్ గార్డెన్‌కీ మాత్రమే ఉపయోగించాలి. అంతే తప్ప అందరికీ అనుమతి ఇచ్చానే అనుకో... బోర్ విరిగి తగలడుతుంది'' అని కరాఖండిగా చెప్పేసాడు. మరల నన్ను వేరేగా పిలిచి-

''చూడు కిరీటీ! ఇతరుల మీద ఆధారపడ్డం ఎంత కాలమని? అందువల్ల ఈ స్కూల్‌బెల్ట్‌లోనే మన ఇద్దరి ఇళ్ళున్నాయి కాబట్టి కంబైండ్‌గా ఒకేసారి ఇద్దరం బోర్ కొట్టించేద్దాం. కొంతయినా కలిసొస్తుంది'' అని నాలో ఆశలను పునరుజ్జీవింపజేసాడు గణపతి.

వాడి సలహా మా ఇంటిల్లిపాదికీ నచ్చింది. సరేనన్నాం. తనకి తెలిసిన జియొలజిస్ట్‌ను తీసుకువచ్చి తన ఇంటికి, మా ఇంటికీ కూడా టెస్ట్ చేయిస్తానని చెప్పాడు గణపతి. అన్నట్లుగానే ఒకరోజు సాయంత్రం లావుపాటి వ్యక్తి హీరోహోండా మీద వచ్చాడు. పేరు ప్రసాద్. తను జియొలజిస్ట్‌నని, గణపతిగారు పంపారని చెప్పి పరిచయం చేసుకున్నాడు.

అతన్ని తీసుకుని నేను పెరట్లోకి దారి తీసాను. జేబులోంచి కాలిక్యులేటర్‌లాంటి చిన్న పరికరం తీసాడు. దాన్ని పట్టుకుని మా పెరటి జాగాలో ఆ మూలా, ఈ మూల తిరిగి అయిదు నిముషాల తరువాత ఓ ఇటుకముక్కను తెచ్చి ఓ చోటులో పడేసాడు.

''ఈ చుట్టుప్రక్కలంతా డ్రైప్రాక్చర్. ఈ ఒక్కచోట మాత్రం నైన్టీ పర్సెంట్‌దాకా గ్యారంటీ వుంది. మీరు బోర్ వేసినప్పుడు చెబితే నేనూ వుంటాలెండి'' అని బయటకు వచ్చేసాడు ప్రసాద్.

తన ఫీజు అయిదు వందలని చెప్పి వసూలు చేసాడు. గణపతి కూడా టెస్ట్ చేయిస్తానన్నాడు కదాని తీసుకెళ్లాను. కానీ వాడు క్యాంపుకెళ్లాడని, తమకి ఇంట్లో ఏమీ చెప్పలేదని గణపతి తల్లి చెప్పింది,. తను తరువాత వచ్చి కలుస్తానని చెప్పి హీరోహోండా ఎక్కాడు ప్రసాద్.

తరువాత మరల అరగంటలో గణపతి ఇంటికి వెళ్ళే సరికి ఆరుబయట కుర్చీలో ఉన్నాడు.

నేను జరిగిన విషయం చెబితే తెగ నివ్వెరపోయాడు.

''అదేంటి వచ్చాడా! నాతో ఎవరూ చెప్పలేదే. నేను నెల్లిమర్ల వెళితే క్యాంపుకెళ్లానని అబద్ధమాడతారా? ఎంత పని జరిగింది? పోనీలే. నువ్వు బోరింగు వేయించే పనులు మొదలుపెట్టు. నేనీలోగా అతడ్ని పిలిపించి టెస్టు చేయించడమేమిటి నీతోపాటుగా కొట్టించేస్తాను. ప్రొసీడ్'' అనేసి లోపలికెళ్లిపోయాడు గణపతి. ఈ విషయంలో అమ్మ, సువ్రత కూడా నన్ను ప్రోద్బలంచేసారు.

రెండురోజుల తరువాత గణపతి నన్ను కలిసాడు. జియొలజిస్ట్ తనిఖీ చేసి బోర్ పడ్తుందని చెప్పాడనీ, తను విజయ బోర్‌వెల్స్ వారితో మాట్లాడి అడ్వాన్స్ కూడా ఇచ్చినట్లు తెలిపాడు.

''నేను పదో తారీకున ముహూర్తం పెట్టించుకున్నాను. నువ్వు కూడా ఆ ఆరోజుకి సిద్ధంగా ఉండు. ఇద్దరికీ అయితే కొంత తగ్గిస్తాడు'' అని చెప్పి భుజం తట్టాడు గణపతి. కానీ చేతిలో చిల్లిగవ్వలేదు.

అయితే నా పరిస్థితిని అర్థం చేసుకుని ''ఏవండీ! నా వస్తువులు బ్యాంకులో పెట్టి లోన్ తెండి'' తన ఆభరణాలు సైతం తీసివ్వడానికి సిద్ధమైంది సువ్రత.

ఆమె త్యాగం చూసాకైనా జలదేవత కరుణించదా? బ్యాంకు నుండి రుణం పొందడానికి సిద్ధమయ్యాను.

పదవ తేదీన మా పెరట్లోకి బోర్ లారీ వచ్చి ఆగింది.

''ముందు మీ పెరట్లో ప్రహరీ గోడ పడగొట్టేస్తేగానీ వేయించే వీలులేదు. నీ తరువాతనే నేను మొదలుపెడతాను'' అని చెప్పి ఇంటికెళ్లాడు.

బోర్ లారీ చూసి చిన్నాచితక జనం ప్రోగయ్యారు. ముహూర్తానికి ఓ కొబ్బరికాయ పగలగొట్టి మొదలెట్టారు. గాల్లోకి ధూళి లేచింది.

మొదలెట్టిన పావుగంటకి గణపతి వచ్చి నా ప్రక్కనే కుర్చీలో కూలబడ్డాడు.

''జలం పడితే మోటార్ కూడా బిగించుదూగానీ. కన్సెషన్ ఇప్పిస్తా'' భరోసాగా మాట్లాడాడు.

అరవై అడుగులు మొదలు పణుకులు పగుల్తున్న ధ్వనులు. ఏమాత్రం తేడా లేనట్లుగా తెల్ల బుగ్గి.


ఒక్కొక్కటీ గొట్టాలు దిగుతున్నాయి.

''గొట్టాలు లెక్కపెడ్తున్నావా? ధూళిలో కనబడవుగా?'' కిసుక్కున నవ్వాడు గణపతి.

''మీకేదో ఫోన్. లైన్లో ఉన్నారు'' గణపతికి ఇంటి దగ్గర్నుంచి కబురు తెచ్చాడు పుత్రరత్నం ఈశుబాబు.

''మన స్కూల్ దగ్గర బోర్ పడిందిగా! నీకేం బెంగ లేదు'' అని చెప్పి గణపతి లేచాడు.

''పర్లేదంకుల్! ఏడాదికి సరిపడా ముగ్గు దొరుకుతుంది. గోనెలు రెడీ చేసారా?'' అని ఈశుబాబు ఒకటే నవ్వులు.



దట్టమైన చీకటిని పారద్రోలడానికి ఫోకసింగ్ లైట్ పనికి ఆటంకంలేని విధంగా...

ధణ్‌ధణ్‌లాడుతూ ఒకటే ఘోష!

తొంభై అడుగులు లోతున గొట్టాలు దాటాయి.

నిస్పృహగా లోనికి నడిచాను.

వండుతున్న మిషతో సువ్రత లోపలుండిపోయింది. పెరటి గుమ్మం దగ్గరనుంచి అమ్మ మాత్రం ఆశతో కదలకుండా చేతిలో తులసిపూసలు తిప్పుతూ రామనామ స్మరణ చేస్తూ చూస్తూంది. నూట పది అడుగులు దాటాక బోర్ మిషన్ ఆపాడు.

''ఒకటే షీట్ రాక్ సార్. ఈ పణుకుల మధ్య నీళ్ళు పడ్డం కష్టం సార్. మీరు ఇంకా నష్టపోవడం నాకిష్టం లేదు'' బోర్‌వెల్ సూపర్‌వైజర్ చెప్పాడు.

అమ్మ, సువ్రతల మొహాలు పాలిపోయి ఉన్నాయి. బోర్‌వెల్స్ వారికి ఇవ్వవలసిన బ్యాలెన్స్ ఇచ్చేసి వెనక్కి పంపుదామని నిశ్చయించుకున్నాను.

జనం ఒకరొకరే రకరకాలుగా వ్యాఖ్యనాలు చేసుకుంటూ వెళ్ళిపోతున్నారు.

''కేసింగ్ పైప్ తీసేస్తే మీకు కొంత డబ్బు తగ్గుతుంది'' అన్నాడు డ్రైవర్ సానుభూతి వ్యక్తపరుస్తూ.

''సీజనల్ బోర్ క్రింద వాడుకోకూడదూ! అలాగయితే మరి పైపు తీయించకండి'' అని మరో కూలి సలహా.

కానీ అప్పటికే బుర్ర వేడెక్కిపోయింది. అందుకనే అసహనంగా కేసింగ్ పైపు ఊడబెరికించాను. గుడ్డి కంటే మెల్ల మేలులా. బోరింగ్ లారీ వెళ్లడానికి సిద్ధం అయింది. గణపతి ఇంటి దగ్గర ఆగుతుందేమోనని చూసాను. తరువాత గణపతి కలిసాడు.

''మా దూరపు బంధువొకాయన చనిపోయాడని తెలిసింది. చావు వార్త తెలిసాక పని మొదలెట్టకూడదని మా అమ్మమ్మ చెప్పింది. అందుకని ప్రస్తుతం వేయించడంలేదు. అన్నట్లు నీ ఇంట్లో నీళ్ళు పడ్డాయా?'' ఏమీ ఎరగనట్లుగా మాట్లాడుతున్న గణపతిని చూస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు.

అమితమైన నైరాశ్యపు చీకటిలో కొట్టుకులాడాను.

ఇది జరిగి మూడురోజులు దాటింది.

నా దగ్గరకు వచ్చాడు గబగబా వచ్చాడు గణపతి.

''అనవసరంగా కేసింగ్ పైపు తీయించేసావు. నీ బోర్‌లోకి నీళ్ళు వూరాయేమో'' అని పెరటిలోకి తీసుకెళ్లి రాళ్ళు వేసి చూపించాడు.

'బుడుంగ్' మంటూ నీళ్ళ శబ్దమే. నమ్మలేకపోయాను. మా ఇంటిల్లిపాదిలో సంతోష ఛాయలు.

''మనూరి కరణం దగ్గర సెకండ్‌హాండ్ బోరింగ్ హ్యాండ్‌సెట్ ఉంది. తక్కువ రేటుకి వస్తుంది. అది తెచ్చి బిగిస్తే కనీసం కొంతకాలమైనా నీళ్ళు కొట్టుకోవచ్చు. మెకానిక్‌ని కూడా మాట్లాడతాను'' అని ఆశలు కల్పించాడు గణపతి.

బోర్ కొట్టించిన పాపానికి ఇప్పటికే పదివేలు వృధా అయింది. మరి ఈ ఉన్న బోర్ కొలాప్స్ అయిపోకుండా హ్యాండిల్ బిగించడం మంచిదేమో!

మళ్ళా కొంత పైకం అప్పుతెచ్చి కేసింగ్ పైపు, హ్యాండిల్ సెట్ కొన్నాను. మెకానిక్ వచ్చి బిగించాడు.

గణపతి హ్యాండిల్ అందుకుని బోర్ కొట్టాడు. మొదట ఎర్రటి నీరు. ఆపై తెల్లతెల్లగా... అలా రెండు బిందెలు ధారాపాతంగా...

అమ్మ, సువ్రతలు హద్దుల్లేని ఆనంద జలధిలో...

కానీ? ప్చ్! మూడో బిందెకు బురద వచ్చింది. అటు పిమ్మట ఒక్క బొట్టు లేదు.

''మాబాగుంది వరస. నాడా దొరికిందని గుర్రం కొన్నట్టయింది. సీజనల్ బోర్ అని చెప్పారుగా'' వ్యంగ్య ధోరణిలో అని నవ్వుకుంటూ వెళ్లిపోయాడు గణపతి. మా అందరి ఆశలు నీటిమూటలైనాయి.

మరల మా నీటి వెతలు మావే. అర కిలోమీటరు దూరం వెళితేగానీ నీరు దొరకని దుస్థితి!

• • •

ఒకరోజు సువ్రత బిందెతో తిరిగి వచ్చి ఒక్కసారి కూలబడిపోయింది. ఒకటే వెక్కివెక్కి ఏడవసాగింది.

''నీళ్ళు రాలేదనా ఆ కన్నీళ్ళు...'' ఊరడిస్తూ అన్నాను.

''కాదండీ! నేల తల్లి కరుణించకపోయినా రాని కన్నీళ్ళు సాటి మనిషై వుండి మృగంలా ప్రవర్తించి మనలను పావులుగా వాడుకుని, మన బాధలను, కష్టాలను చూస్తూ వినోదించిన వాడి హీనవైఖరి తెలిసి వచ్చాయండీ కన్నీళ్ళు!''

''ఎవరు సువ్రతా?'' ఆదుర్దాగా ప్రశ్నించాను.

''మరెవరు గణపతి!''


''గణపతా!''

''ఔను వాడే. మీకు తోడుగా వుంటున్నట్లుగా నటించి మన మీదే ఓ ప్రయోగం చేసాడు గణపతి. జియోలజిస్ట్ అని పంపించాడా..! కానీ అతను మామూలు మెకానిక్. వాడి దగ్గర్నుంచి మనమిచ్చిన సొమ్ములొంచే కమీషన్ కొట్టేసాడు. ఇంక మనం వెర్రిగా నీటికోసం వెంపర్లాడ్తున్నామని చెప్పి తను ఒక్క పైసా ఖర్చు చేయకుండా మన చేతనే నీళ్ళధారలా ఖర్చు చేయించాడు. లేనిపోని ఆశలు మనలో రేకెత్తించి నిలువెల్లా నిరుత్సాహం పరుచుకుంటుంటే వినోదించిన శాడిస్ట్.'' ఆమె ఆవేశం, ఆవేదన కలుపుకుని అంటున్న ప్రతి ఒక్క మాట నన్ను నిర్వీర్యుణ్ణి చేసింది. అంటే గణపతి ఇంత వరకూచేసింది నయవంచనన్నమాట.

సువ్రత అమ్మను చుట్టేసుకుని ఏడుస్తున్న దృశ్యం నిలువెల్లా విషాదం నింపింది.

★

## రొమాంటిక్ హీరో



అక్షయకుమార్‌కి ఇండస్ట్రీలో రొమాంటిక్ హీరోగా అంత పేర్లేదు. అదేమాట అతనితో అంటే, ఎందుకు లేదు, నేను రొమాన్స్, కామెడీ, హారర్ అన్నీ చేయగల్ను. దడ్‌కన్, హేరాఫేరీ లాంటి సినిమాలు హిట్టుకాలేదు. నేను రొమాన్సుకి పనికి రాననడం ఏం బాలేదు. కావాలంటే కో-స్టార్స్‌ని అడగండి, నా రొమాన్స్ గురించి హీరోయిన్స్‌ని అడగండి. వాళ్ళే చెప్తారు... అంటూ మండిపడ్డాడు.

ఏ హీరోయిన్ని అడుగుదాం... మరి!

- ప్రియ

